నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్లకొమ్మల తొలగింపు, పలు మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని కింద తెలిపిన ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు...

లక్ష్మీనగర్, ఇంద్రప్రస్థ కాలనీ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పద్మావతి కాలేజ్, సంగం లక్ష్మీబాయ్ కాలేజ్, రవూఫ్ నగర్, జమాల్ కాలనీ, రాజు నగర్, అబుబాకర్ మాస్క్, లలితా బాగ్, మొయిన్‌బాగ్, చిల్డ్రన్ జైల్, రక్షాపురం టింబర్ డిపో, అక్తర్ పీటీ, ఎంసీహెచ్ కాలనీ, రేస్‌కోర్స్ రోడ్, లైబ్రరీ పీటీ, వాణి స్కూల్, అరుంధతి కాలనీ, ఫతేష్ నగర్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు...

లక్ష్మీనగర్ క్రాస్‌రోడ్, రామాలయం, వాణీ నగర్, పటేలమ్మ మడిగ, అనంద్ బిస్కెట్ ఫ్యాక్టరీ, ధోబీఘాట్ రోడ్, రాజనర్సింహా నగర్ కాలనీ, గౌస్‌నగర్, ఇందిరా నగర్, రియాసత్ నగర్, గులాం ముస్తాఫా నగర్, ఒవైసీ గ్రౌండ్, రాయల్ సీ హోటల్, మిధాని డిపో, హయత్ హోటల్, హబీబ్‌నగర్, పిసల్‌బండ రోడ్, పిసల్‌బండ క్రాస్‌రోడ్, యూనిక్ స్కూల్, బిలాల్ మజీద్, అలీహంజ మజీద్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

పీజీ లాసెట్ మొదటి ర్యాంకర్‌కు సన్మానం



హిమజను సన్మానిస్తున్న విఠల్‌రెడ్డి

లింగోజిగూడ: పీజీ లా సెట్ ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించిన హిమజను శుక్రవారం మన్సూరాబాద్ హిమపురి కాలనీలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు టంగుటూరి నాగరాజు, నర్సింహ్మగౌడ్, కాలనీవాసులు సత్యానారాయణరెడ్డి, గోపీకృష్ణారెడ్డి, దత్తంరెడ్డి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అభినందన సభకు ఆహ్వానం



అభినందన సభకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న చందుయాదవ్

చంపాపేట: గత నెల 18న అహ్మదాబాద్‌లో జరిగిన కియో జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటి పతకాలను సాధించిన విజేతలకు ఈ నెల 29 చంపాపేట డివిజన్ సాయిరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చందు యాదవ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సినీ హీరో సుమన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సభకు ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవి ముదిరాజ్, మల్లేష్‌గౌడ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని సన్మానించిన ధర్మసమాజ్ పార్టీ




డీసీపీ సన్మానిస్తున్న రాజ్‌కమల్ మహారాజ్

మలక్‌పేట: ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రేటర్ అధ్యక్షుడు రాజ్‌కమల్ మహారాజ్ డీసీపీని సన్మానించారు. కార్యక్రమంలో సైదాబాద్ మండల నాయకులు సైదులు, పరశురామ్, బాబు, వెంకటేష్, బాలు, మూర్తి తదితరులు ఉన్నారు.

30 వరకు విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలు

డిప్యూటీ డీఈఓ ఆస్రా ఫాతిమా



చాదర్‌ఘాట్: విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలు, తెలివితేటలు పరిశీలన అనంతరం మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు బేస్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట డిప్యూటీ డీఈఓ అస్రా ఫాతిమా తెలిపారు. మలక్‌పేటలో ఆమె మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరం ఆరంభంలో జరిగే బేస్‌లైన్ పరీక్షలు తెలుగు, ఇంగ్లిష్ మీడియం అంశాలపై ఉంటాయని తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఈ పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజిస్తామని చెప్పారు. మలక్‌పేట మండలంలోని 13 ఉన్నత పాఠశాలల్లో 4,232 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వచ్చే మార్చి నాటికి సీ గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులు ఏ, బీ గ్రేడ్‌ల్లోకి చేరేలా కార్యాచరణ ఉంటుందని వివరించారు. విద్యార్థుల ప్రగతికి ఈ పరీక్షలు కొనమానంగా నిలుస్తాయని తెలిపారు.

దివ్యాంగులకు అండగా సర్కారు

ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్



హెలెన్ కెల్లర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చాదర్‌ఘాట్: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తుందని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హెలెన్ కెల్లర్ 145వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మలక్‌పేట నల్గొండ చౌరస్తా జాతీయ దివ్యాంగుల పార్కులోని హెలెన్ కెల్లర్ విగ్రహానికి మంత్రి లక్ష్మణ్ కుమార్, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, డైరెక్టర్ శైలజ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ గొప్ప సంఘ సంస్కర్త అని, ఆమె ఆదర్శాలను ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. వికలాంగుల న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. వికలాంగులకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోటానికి పలు పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. రూ.50 కోట్లతో దివ్యాంగుల ఉపకరణాల కొనుగోలుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, దివ్యాంగ మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందించడానికి రూ.5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ వికలాంగుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం వారు బధిర ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.

ఫ్లెక్సీలపై గుసగుసలు

మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో హెలెన్ కెల్లర్ 145వ జయంతి వేడుకలకు బదులుగా జన్మదిన వేడుకలు అంటూ పేర్కొన్నారు. దాంతో కార్యక్రమానికి వచ్చిన వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అధికారులకు జన్మదిన, జయంతి వేడుకలకు తేడా తెలవదా అని గుసగుసలాడుకోవడం కనిపించింది.

న్యాయం చేయాలని సిగ్మా విద్యార్థుల వినతి



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిగ్మా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు

చైతన్యపురి: అనుమతులు లేకుండా నడుస్తున్న ఇన్‌స్టిట్యూషన్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు శుక్రవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. రాజస్థాన్ యూనివర్సిటీకి అనుబంధంగా సిగ్మా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ గ్రీన్‌ఫీల్డ్ ఇన్‌స్టిట్యూషన్‌ను ముసారంబాగ్‌లో ఏర్పాటు చేశారని, ఏడాది అయినా సరైన ఫ్యాకల్టీ లేకుండానే ఒక్కొక్కరి నుంచి అందినకాడికి ఫీజులు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సెమిస్టర్ పూర్తి అయిన విద్యార్థులకు ఇచ్చే మెమోలలో చదివిన కోర్సు కాకుండా వేరే సబ్జెక్ట్ చదివినట్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై యాజమాన్యాన్ని నిలదీయగా సమాధానం దాటవేస్తున్నారని చెప్పారు. యూనివర్సిటీ గుర్తింపు, ప్రభుత్వ అనుమతి గురించి అడిగితే తప్పుడు పత్రాలు చూపిస్తున్నారని విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. క్లాసులు నిర్వహించకుండానే తమ తల్లిదండ్రులకు ఫోన్‌లు చేసి ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌స్టిట్యూషన్‌పై చర్యలు తీసుకుని నాలుగు వందల మంది విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశమివ్వాలి

మంత్రి అడ్లూరికి రాపోలు భాస్కర్ వినతి



మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చిన న్యాయవాది రాపోలు భాస్కర్

చాదర్‌ఘాట్: స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశాలు కల్పించాలని ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మలక్‌పేటలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ మేనిఫెస్టో హామీ ప్రకారం ఇప్పటికే పలు రాష్ట్రాల్లో వికలాంగులకు అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 20 లక్షల వికలాంగులు, కుటుంబసభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆయన వివరించారు.

నూతన పైప్‌లైన్‌తో మంచినీటి సమస్యకు పరిష్కారం



మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్, కాలనీవాసులు

లింగోజిగూడ: నూతన పైప్‌లైన్‌ల నిర్మాణంతో కాలనీల్లో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో రూ.24 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు శుక్రవారం నర్సింహారెడ్డి కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ శివారు కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక చాలా ఏళ్లుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో శివారు కాలనీల సమస్యలను మేయర్, జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఎన్నికల హామీల మేరకు అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు రమేష్, సక్రు నాయక్, కాలనీవాసులు గొలుసు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, తెన్నూరు శ్రీనివాస్, సామ మహేష్‌రెడ్డి, అంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌రావు, ఉగాది అంజయ్య, ఎడవల్లి నరసయ్య, ప్రభాకర్, నాయకులు నక్క రాజేష్‌గౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, నవీన్‌రావు, శ్రీధర్‌గౌడ్, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు



ఐవీఎఫ్ గోరింటాకు సంబరాల్లో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

నాగోలు: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు శుక్రవారం నాగోలులోని కో-ఆపరేటివ్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయమని తెలిపారు. గోరింటాకు పెట్టుకోవడం ద్వారా అంటు వ్యాధులను దూరం చేసుకోవడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి ఐవీఎఫ్ తెలంగాణ మహిళా విభాగం చైర్ పర్సన్ ఉప్పల స్వప్న, ప్రధాన కార్యదర్శి మంజుల సారధ్యం వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్, కోశాధికారి కొడిపాక నారాయణ, సికింద్రాబాద్ అధ్యక్షుడు బెలిదే రవికుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సాంబు పాండయ్య, మణిమాల, నళిని, అర్చన, స్వాతి, రంగారెడ్డి జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడు చింతల రజనీకాంత్, గౌరిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ మారుతినగర్‌లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని వినతి



సీఐ వెంకటేశ్వరావుకు వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

నాగోలు: కొత్తపేట డివిజన్ న్యూ మారుతినగర్ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో టూవీలర్స్, పెట్రోల్ దొంగతనాలు జరుగుతున్నాయని, కాలనీలో పెట్రోలింగ్ పెంచాలని న్యూమారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు చైతన్యపురి సీఐ వెంకటేశ్వరరావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూమారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరంకి రవి మాట్లాడుతూ రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు కాలనీలోకి వచ్చి ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్ దొంగతనాలు చేస్తున్నారని, ఇతర ప్రాంతాలనుండి అపరిచిత వ్యక్తులు వచ్చి న్యూసెన్స్ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రవికేశవ్, మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, సలహాదారులు సత్తయ్య, హరిప్రసాద్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



చిల్డ్రన్స్ పార్కులో మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మనోహర్‌రెడ్డి తదితరులు

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

వనస్థలిపురం: లయన్స్ క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో సచివాలయనగర్‌లోని చిల్డ్రన్స్ పార్కులో నూతనంగా నెలకొల్పిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుక్రవారం క్లబ్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ గవర్నర్ లయన్ ఎస్.మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్ గంపా నాగేశ్వర్‌రావు, లయన్ రామయ్య నాయుడు, లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షుడు విట్టా దూరయ్య, ప్రధాన కార్యదర్శి నందకిశోర్, కోశాధికారి మల్లికార్జునరావు, సాంబశివరావు, చంద్రశేఖర్‌రెడ్డి, డీఎస్‌వీ ప్రసాద్, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్‌లో 53 బైక్‌లు, రెండు ఆటోలు సీజ్



స్వాధీనం చేసుకున్న వాహనాలు, మద్యం, గుట్కా ప్యాకెట్లు

చైతన్యపురి: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో గురువారం రాత్రి రాచకొండ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసీపీ అమరగాని కృష్ణయ్య, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డితోపాటు తొమ్మిది మంది ఇన్‌స్పెక్టర్‌లు, 240 మంది పోలీస్ సిబ్బంది కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్నారు. కాలనీలోని 840 ఇండ్లలో సోదాలు నిర్వహించి ఆరుగురు అనుమానితులు, ఇద్దరు రౌడీషీటర్లను అదుపులోకి తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. సోదాల్లో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 53 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేశామన్నారు. రూ.8 వేల విలువైన మద్యం పాటిళ్లు, రూ.19 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామని చెప్పారు. అసాంఘిక శక్తుల ఆట కట్టించి నేరాల అదుపు చేసేందుకు కార్డన్ సెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.23, వంకాయ రూ.28, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.42, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.40, దొండ రూ.31, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.12, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.28, మునగ రూ.85, కంద గడ్డ రూ.55, బీట్‌రూట్ రూ.28, కీర రూ.35, బీన్స్ రూ.95, క్యాప్సికమ్ రూ.67. ఈ రోజు శనివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నేడు మీర్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్‌లోని మీర్‌పేట్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నట్లు సరూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నూతన మీర్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

మంత్రి దామోదరకు కృతజ్ఞతలు

వనస్థలిపురం: డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ నాయకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ ఉదయ్‌కుమార్, ఎంహెచ్ఎస్ఆర్‌బీ మెంబర్ సెక్రటరీ గోపికాంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా నోటిఫికేషన్లు ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, ఏఎన్ఎం పోస్టులు త్వరగా భర్తీ చేయాలని మంత్రి, సీఈఓను కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ డా.శాంతికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫియొద్దీన్, కోశాధికారి ఎన్.బిక్షపతి పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి ఎల్‌ఓసీ అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

నాగోలు: ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మంది పేదలకు లబ్ధి కలుగుతుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీ చెందిన చిన్నారి శ్రేయాన్స్ వెన్నుముకలో కొవ్వు పెరగడంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆ చిన్నారి వైద్యానికిగాను రూ.1.70 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి శుక్రవారం చిన్నారి తండ్రి సంతోష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గండికోట శ్రీనాథ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో హెలెన్ కెల్లర్ జయంతి



వేడుకల్లో పాల్గొన్న రోషన్, జానకి తదితరులు

మలక్‌పేట: మలక్‌పేటలోని ఫిన్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ది డెఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రోషన్ హాజరయ్యారు. హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫిన్ డైరెక్టర్ జానకి, జనరల్ సెక్రటరీ బాలకృష్ణారెడ్డి, బాబుజాన్, సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య కారక వాహనాల తనిఖీ

మలక్‌పేట: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ నిమిత్తం వాహనాల తనిఖీ చేపట్టారు. శుక్రవారం నల్లగొండ క్రాస్‌రోడ్, దిల్‌సుఖ్‌నగర్, మూసారాంబాగ్, మలక్‌పేట తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. కాలుష్యాన్ని వెదజల్లున్న ఆటోలను సీజ్ చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై రాము తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పొగ చిమ్ముతూ రోడ్డుపై తిరుగుతున్న ఆటో

ఘనంగా వారాహిదేవి నవరాత్రులు



కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న దేవాలయ సెక్రెటరీ శ్రీనివాస్

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా దేవి మందిరంలో వారాహిదేవి నవరాత్రులు సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి, ఉత్తరాధికారి శ్రీ దత్తేశ్వరానంద భారతి మహాస్వామి ఆశీస్సులతో ప్రారంభమైన నవరాత్రులలో శుక్రవారం అమ్మవారికి విశేష 18 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విఠల్ శర్మ, నిఖిల్ శర్మ, సువర్ణ లత, అరుణ, జయశ్రీ, కనకవల్లి, రాధ, సరిత, మైధిలి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు



వనస్థలిపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: ప్రాధాన్యతా క్రమంలో కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వనస్థలిపురంలోని జైహింద్ కిరాణం రోడ్డులో రూ.62 లక్షలు, ఆర్‌టీసీ కాలనీలో రూ. 56.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు నెలల్లో అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, వనస్థలిపురం కాలనీ అధ్యక్షుడు ఆర్.జగదీష్ కుమార్, కార్యదర్శి కె.సంజయ్ కుమార్, ఉప్పు వెంకటేష్, పురుషోత్తం, నరేందర్, స్వర్ణ మాధవి, సాయికిరణ్ గౌడ్, ఆర్‌టీసీ కాలనీ అధ్యక్షుడు ముకుందరాజ్, కార్యదర్శి జైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, క్రాంతికుమార్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

డీసీపీకి సీనియర్ సిటిజెన్స్ సన్మానం



డీసీపీ చైతన్యకుమార్‌ను సన్మానించిన సీనియర్ సిటిజెన్స్

సైదాబాద్: సౌత్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య కుమార్‌ను సీనియర్ సిటిజెన్స్ సన్మానించారు. సైదాబాద్ చౌరస్తాలోని కార్యాలయంలో డీసీపీని సీనియర్ సిటిజెన్స్ ప్రసాదరావు, శేషగిరిరావు, రమేష్, సూర్యనారాయణలు కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్ దంపతులు, ఒంటరిగా నివసించే వారి ఇళ్ల వద్ద పోలీస్ గస్తీ పెంచాలని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీసీపీని కోరారు. తమ వినతికి డీసీపీ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ఆలిండియా హ్యాండ్లూమ్ మేళాకు విశేష ఆదరణ



వనస్థలిపురంలో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురంలోని హెచ్ఎండీఏ ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా స్థానికుల ఆదరణ చూరగొంటోంది. దుస్తులు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు వనస్థలిపురం, పరిసర కాలనీల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, గాజులు, బ్యాగులు, చెప్పులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని మేళా నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు.